రంపచోడవరం, డిశంబరు 26: ఏజన్సీలోని గిరిజన విద్యకు పెద్దపీట వేసి గిరిజన విద్యార్ధులు ఉన్నత చదువులు చదివి కేంద్ర, రాష్ట్రస్థాయి ఉద్యోగాలు అవరోదించాలని రంపచోడవరం యం.ఎల్.ఏ శ్రీమతి వంతల రాజేశ్వరి, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం స్థానిక బాలురు, బాలికల గురుకుల పాఠశాల నాలుగు అధనపు తరగతి గదులు, వాటర్ టాంక్'కు యం.ఎల్.ఏ వంతల రాజేశ్వరి, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నిశాంత్ కుమార్ ఇరువురు కలిసి ప్రారంబోత్సవం చేసారు. ముందుగా స్థానిక బాలుర వసతి గృహ ఆవరణలో, డిగ్రీ కళాశాల ప్రాంగణలోగల బాలికల గురుకుల పాఠశాల నందు వాటర్ టాంక్ కు కొబ్బరికాయకొట్టి, రిబ్బస్ కట్ చేసి శిలాపలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా యం.ఎల్.ఏ మాట్లాడుతూ గిరిజన విధ్యార్ధులు ఉన్నత చదువులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వము అన్నివసతులు కల్పించడం జరిగిందని అందుకు ఏజన్సీకి మంచి పేరు తెచ్చుకురావాలని విధ్యార్ధులను సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నఎడల మాదృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యతో పాటు ఆటపాటలు అన్ని రంగాలలో ఏజన్సీ ముందుండే విధంగా విధ్యార్ధులు కృషిచేయాలన్నారు. రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాదించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రంపచోడవరం ఏజన్సీ ఒక మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దేందుకు ప్రతిపాదనలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా 60లక్షల వ్యయంతో నాబార్డు నిదులతో నాలుగు అధనపు తరగతి గదులు అతివేగవంతంగా కట్టించిన విధ్యార్ధులకు ఉపయోగార్దం ఈ అధనపు గదులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా బాలికల గురుకుల పాఠశాలలో 25లక్షల నాబార్డు నిదులతో 40వేల లీటర్ల సామర్ద్యం కలిగిన వాటర్ టాంక్ విధ్యార్ధులకు నీటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. అందుకు విధ్యార్ధులు ఉపాధ్యాయులు చెప్పిన విధ్యను శ్రద్ధగా విని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విధ్యార్ధులను సూచించారు. 36లక్షల వ్యయంతో రంపచోడవరం మండలం బొర్నగూడెం మెయిస్ రోడ్డు నుండి బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణం వరకు సిసి రోడ్డును మంజూరు చేయడం జరిగిందని ఈ పనులు కూడా త్వరతగతిని పూర్తిచేయుటకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విధ్యార్ధుల విధ్యపట్ల కొన్ని సూచనలు కూడా యం.ఎల్.ఏ., పి.ఓ కలిసి సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఈ.ఈ. పికె నాగేశ్వరరావు, ఏ.ఈ యంవివి సత్యనారాయణ, జె.ఈ పున్నయ్య, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు, సూర్యనారాయణ రాజు, కంగల మనోహర్, సి.ఐ.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అమృతకుమార్, సత్యనారాయణమూర్తి, జె.ఎల్ ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.